ఈ సభ నీ సొంతం కాదు

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై జగదీశ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'ఈ సభ నీ సొంతం కాదు. మా అందరి తరపున అక్కడ కూర్చున్న పెద్దమనిషివి మాత్రమే' అంటూ బీఆర్‌ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. సభను అట్టుడికించాయి. కాంగ్రెస్ సభ్యులంతా లేచి జగదీశ్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. బీఆర్‌ఎస్ సభ్యులు కూడా లేచి అరవడంతో సభలో ఉద్రిక్తత నెలకొంది. ఆ సమయంలోనూ 'సభను ఆర్డర్‌లో పెడితేనే నేను మాట్లాడుతా. ఆ బాధ్యత మీదే' అని జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించడం అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. 'స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధిస్తారా? వీవాంట్ సస్పెండ్..వీవాంట్ సస్పెండ్' అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ సభ్యులు తీవ్రతను పెంచారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ సభ్యుల పరస్పర అరుపులతో సభను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ 11:35 నిమిషాలకు ప్రకటించారు. తర్వాత తిరిగి మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో తిరిగి సభ ప్రారంభమైంది. ఆ తర్వాత జగదీశ్‌రెడ్డిని బడ్జెట్ సెషన్ వరకు సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

ఏం జరిగిందంటే..

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై సభలో బీఆర్‌ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి లేస్తూనే తన మాటలతో ఎదురుదాడికి దిగారు. చార్ట్ జీపీటీ, ఏఐ టెక్నాలజీ ఆధారంగా గవర్నర్ ప్రసంగం తయారు చేసినట్టుందని దెప్పిపొడిచారు. తెలుగులో ట్రాన్స్‌లేషన్ మక్కికి మక్కిలా ఉందనీ, కొన్ని వాక్యాలు అర్థం కాకుండా, ప్రారంభానికి, ముగింపునకు పొంతన కుదరకుండా, వాస్తవాలు లేకుండా ఉండటం ఆశ్చర్యకరంగా అనిపించిందన్నారు. గవర్నర్ ప్రసంగం మనస్సు పెట్టి కాకుండా మొక్కుబడిగా తయారు చేసినట్టు ఉందనీ, మనస్సు కవి ఆత్రేయ ఉంటే కాపీని చూసి ఆత్మహత్య చేసుకునేటోడని దెప్పిపొడిచారు. గవర్నర్‌తో 15 నెలల పాలనపై 36 నిమిషాల్లో 360 అవాస్తవాలు మాట్లాడిం చారని విమర్శించారు. ప్రసంగ కాపీ చూసి గవర్నర్ మనస్సు గింజుకుంటున్నట్టుందనీ, అందుకే మనస్సు పెట్టి కాకుండా మొక్కుబడిగా చదివి వెళ్లిపోయారని అన్నారు. ఊర్లల్లో తిరుగుతుంటే ఎండిపో తున్న పొలాలు కనిపిస్తున్నాయన్నారు. సభలో నీళ్ల గురించి మాట్లాడాలని రైతులు కోరుతున్నారన్నారు. అవకాశమొస్తే మాట్లాడుతానని హామీనిచ్చాననీ, గవర్నర్ ప్రసంగంపై పార్టీ తరపున మాట్లాడే అవకాశం తనకు కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. ఈ సమయంలో పలువురు కాంగ్రెస్ సభ్యులు కేసీఆర్ ఎక్కడ అని అరిచారు. ' ఎక్కడో దూరంలో లేరు. మీ ముఖ్యమంత్రి కంటే దూరం లేరు. దగ్గర్లోనే ఉన్నారు. రన్నింగ్ కామెంట్ ఆపేయండి. ఎక్కువ మాట్లాడకుండా మూస్కోండి.... రైతులు, గొర్రెల కాపర్ల గురించి మాట్లాడుతుంటే ఎందుకు భయపడుతున్నారు...' అని వ్యాఖ్యానించారు. ఎన్కటికి ఓ ఊర్ల ఏతుల వెంకటయ్య ఉండేవాడనీ, తన దగ్గర బర్లు లేకపోయినా ఉన్నట్టు చెబితే.. సర్పంచి ఎక్కడివని నిలదీస్తే... "పోయిన బర్రె దొరికితే..చచ్చింది లేసొస్తే...అత్తగారు ఇస్తమన్నది ఇస్తే...నేను ఒకటి కొనుక్కుంటే నాలుగు బర్లు కావా?" అన్నడంట అని కథ వివరించారు. గవర్నర్ ప్రసంగం గట్లనే ఉందన్నారు. రైతులకు రుణమాఫీ చేశారా? రైతుబంధు ఇచ్చారా? ఈజీఎస్ కార్మికులకు రూ.12 వేలిచ్చారా? ఆటో కార్మిక సోదరులకు రూ.12 వేలు ఇచ్చారా? రూ.2500 మహాలక్ష్మి అక్కజెళ్లకు ఇచ్చారా? రైతులకు బోనస్ ఇచ్చారా? తులం బంగారం ఇచ్చారా? స్కూటీలిచ్చారా? రెండు లక్షల ఉద్యోగాలిచ్చి సందుక కింద పెట్టారా? ప్రజల కు ఏం చేశారు అధ్యక్షా" అంటూ ప్రశ్నలను సంధించారు.

రూ.21 వేల కోట్ల రుణమాఫీ కండ్లకు కనిపించడం లేదా? : విప్ ఆది శ్రీనివాస్

వెంటనే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం చేసుకుంటూ పచ్చకామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు.. ఆ స్కూళ్లో చదువుకున్న వాళ్లందరికీ అట్లనే కనిపిస్తుందని విమర్శించారు. 'రాష్ట్రంలో బ్యాంకుల్లో రూ.2 లక్షల లోపు పంటరుణాలున్న 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.21 వేల కోట్లను మాఫీ చేసింది కండ్లకు కనిపించడం లేదా? అని నిలదీశారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు జీరో విద్యుత్ బిల్లు ఇస్తున్న విషయం కనిపించడం లేదా? మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల రుణాలిస్తున్న విషయం తప్పా? రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నది వాస్తవం కాదా?' అంటూ ప్రశ్నలతో ఎదురుదాడికి దిగారు.

10 ఏండ్లలో మీరు చేయనిది..15 నెలల్లో ఒక్కొక్కటిగా చేస్తున్నాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పదేండ్ల కాలంలో ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరిస్తే..తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను 15 నెలల్లో ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బదులిచ్చారు. 'ఉద్యమ సమయంలోనూ, 2013 ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేశారా? దళితున్ని సీఎం చేయకుంటే తల నరుక్కుంటానన్నాడు.. నరుక్కుండా? దళితులకు మూడెకరాల భూమిచ్చి బోర్లు వేయిస్తనన్నడు...అది చేసిండా? తమ పార్టీకి చెందిన దళిత నేత భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా ఉంటే..కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సంతలో కొన్నట్టు కొని ప్రతిపక్ష హోదా లేకుండా కేసీఆర్ చేసిండు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిండా? ఎందుకు మాట్లాడుతున్నరు' అని నిలదీశారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోపడుతున్నదనీ, ప్రతి నెలా ఉచిత కరెంటు ద్వారా పేదలకు ఏడెనిమిది వేల రూపాయలను ఆదా చేస్తున్నామని వివరించారు. బీసీ కులగణన చేపడితే..కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు పాల్గొనలేదు? ఇప్పుడు ఈ మాటలేంది? అని ప్రశ్నించారు.

స్పీకర్ వర్సెస్ జగదీశ్ రెడ్డి

సబ్జెక్టుపై డీవీయేషన్ కాకుండా గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడాలని సభ్యులకు సూచిస్తూ జగదీశ్‌రెడ్డికి స్పీకర్ మైకు ఇచ్చారు. 'ప్రసంగంలో లేని ఒక్కటైనా మాట్లాడానా? సభలో ఉండమంటే ఉంటా..పొమ్మంటే పోతా. ఏందిది?' అని జగదీశ్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుని..స్పీకర్‌ను బెదిరిం చడం సరిగాదనీ, జగదీశ్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. తాము మాట్లాడుతుంటే వ్యంగ్యంగా నవ్వడం జగదీశ్ రెడ్డికి తగదన్నారు. అలా వ్యంగ్యంగా నవ్వితేనే ప్రజలు అక్కడ కూర్చో బెట్టారని చురకలు అంటిం చారు. 'జగదీశ్వర్‌రెడ్డి అసహనానికి గురికాకండి..సహనంతో మాట్లాడండి. పదేండ్లు మంత్రిగా కూడా చేశారు. సభాసాంప్రదాయాలను తప్పుదోవ పట్టించడం మంచిది కాదు' అని స్పీకర్ అభ్యర్థించారు. 'అధ్యక్షా. ఏ సభా, సాంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడానో చెప్పిన తర్వాతనే నేను మాట్లాడుతా...' అంటూ జగదీశ్‌రెడ్డి కూర్చున్నారు. మళ్లీ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వగా..'సభను ఆర్డర్‌లో పెడితేనే మాట్లాడుతా..నేను ఏం విరుద్ధంగా మాట్లాడానో చెప్పిన తర్వాతనే మాట్లాడుతా' అని మొండికేశారు. 'నా విషయంలోనే. నన్ను ప్రశ్నించడమే సభా, సాంప్రదాయాలకు విరుద్ధం' అని స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. 'అస్సలే కాదు అధ్యక్షా. ఈ సభ మనందరిది. ఈ సభలో అందరికీ హక్కులున్నాయి. మా అందరి తరపున కూర్చోబెట్టిన పెద్దమనిషిగా మాత్రమే అక్కడ మీరు కూర్చున్నారు తప్ప ఈ సభ నీ సొంతం కూడా కాదు. సభలో అందరికీ సమానమైన హక్కులుంటాయి.' అంటూ స్పీకర్‌నుద్దేశించి వివాదాస్పద, ఏకవచనంతో వ్యాఖ్య లు చేశారు. దీనిపై అధికార పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్‌కు జగదీశ్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. క్షమాపణలు చెప్పాల్సిన తప్పేం చేశాడంటూ బీఆర్‌ఎస్ సభ్యులు లేచి అరిచారు. అదే సమయంలో స్పీకర్ చైర్‌ను అవమానించిన జగదీశ్‌రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులందరూ ముందుకెళ్లారు. హరీశ్‌రావు మాట్లాడు తూ..సభ కాంగ్రెస్ పార్టీకో..ఒక ప్రభుత్వానికో సబంధిం చింది కాదు... ప్రతిపక్ష సభ్యులకు కూడా సమాన హక్కులుంటాయని మాత్రమే జగదీశ్‌రెడ్డి అన్నారనీ, దాంట్లో తప్పేముందని వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. సభలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతుండటంతో సభను పావు గంట వాయిదా వేస్తున్నట్టు 11: 35 నిమిషాలకు స్పీకర్ ప్రకటించారు.

క్షమాపణలు చెప్పకుంటే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి : విప్ అడ్లూరి లక్ష్మణ్

స్పీకర్ చైర్‌లో ఉన్న దళితున్ని పట్టుకుని జగదీశ్‌రెడ్డి అహంకారంతో బెదిరించడం సరిగాదనీ, ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పట్టుబట్టారు. క్షమాపణలు చెప్పకుంటే సభ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో స్పీకర్‌పై పేపర్ విసిరాడనే నెపంతోనే దళిత ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సభ్యత్వాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్పీకర్‌ను అవమానించిన, ఎదురు ప్రశ్నించిన జగదీశ్‌రెడ్డి సభ్యతాన్ని ఎందుకు రద్దు చేయకూడదు అని అడిగారు. మొదటి నుంచీ దళితుల పట్ల ఆయన చిన్నచూపుతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

సభా సాంప్రదాయాల ప్రకారం సభను నడపాలి : తలసాని

బీఆర్‌ఎస్ సభ్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ..సభాసాంప్రదాయాల ప్రకారం స్పీకర్ సభను నడపాలని కోరారు. అధికార పార్టీకి చెందని ఇద్దరు సభ్యులు మాట్లాడుతుంటే తామెవ్వరమూ జోక్యం చేసుకోలేదన్నారు. అధికార పక్షం నుంచి చేతులు ఎవరు లేపితే వారికి మైకు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. విరుద్ధ అంశాలుంటే నోట్ చేసుకుని తర్వాత దానిపై మాట్లాడాలని సూచించారు. మందబలం ఉందని రెండు, మూడు నిమిషాలకోసారి లేచి మైకు అడగొద్దని అధికార పార్టీ సభ్యులకు చురకలు అంటించారు. అధికార పక్షం నుంచి మాట్లాడిన ఇద్దరు సభ్యులు కూడా గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడారా? మంత్రి వెంకటరెడ్డి అలాగే మాట్లాడారా? అని ప్రశ్నించారు.

విద్యా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

"రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగం ప్రమాదంలో పడింది. తెలంగాణలో 18 వేల ప్రాథమిక పాఠశాలలుండగా, 4,400 బడుల్లో 10 మందికంటే తక్కువ విద్యార్థులున్నారు. 1,800 స్కూళ్లల్లో జీరో విద్యార్థులున్నారు. శేరిలింగంపల్లి మండలంలో 1.10 లక్షలు, కుత్బుల్లాపూర్ మండలంలో 1.07 లక్షల మంది విద్యార్థులుండగా, రాష్ట్రంలోని 12 జిల్లాల్లో లక్షలోపున్నారు. బడులున్న చోట విద్యార్థుల్లేరు.. విద్యార్థులున్న చోట బడుల్లేవు. ప్రభుత్వం తక్షణం విద్యా వ్యవస్థను పునవ్యస్థీకరించాలి. పరిస్థితి ఇలాగే ఉంటే నాలుగైదేండ్లలో రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగవుతాయి" అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం శాసనమండలిలో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. చొరవ తీసుకుని ఎన్‌రోల్ చేయక పోతే బడిని మూసేస్తామంటూ జీరో విద్యార్థులున్న చోట ఆయా గ్రామ పంచాయతీలకు నోటీసులివ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పేర్లతో బడులను కట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. ఉన్న బడులను రక్షించేందుకు ముందు చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మన ఊరు..మన బడి పేరుతో చేపట్టిన పాఠశాలల మరమ్మతుల పథకం మధ్యలో ఆగిపోయిందని గుర్తు చేశారు. వాటిని పూర్తి చేసేందుకు రూ.800 కోట్ల వరకు ఖర్చవుతాయనీ, సర్కార్ ఆ దిశగా చర్యలు తీసుకోవాని విజ్ఞప్తి చేశారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం వల్ల విద్యారంగం పూర్తిగా ప్రయివేటీకరణకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ క్రమంలో బ్యూరోకాట్లు, ప్రజాప్రతినిధులతో పాటు ముఖ్యులందరూ ప్రభుత్వ బడుల్లో తమ పిల్లల్ని చేర్పించాలి. ప్రభుత్వాస్పత్రుల్లో తామే స్వయంగా వైద్యం చేయిం చుకోవాలి. అప్పుడే ఈ రంగాలపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అభి ప్రాయ పడ్డారు. కార్పొరేట్ పోటీని తట్టుకుని అవి నిలబడుతాయనీ, సర్కార్ ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రెండు కార్పొరేట్ విద్యా సంస్థల్లోనే లక్ష మంది విద్యార్థులు చదువుకుంటున్నారనీ, అందులో 1,000 మందికి కూడా ర్యాంకులు రావడం లేదని గుర్తు చేశారు. ఆ రెండు సంస్థల్లో వేలాది మంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్న విషయాన్ని దాచి పెడుతున్నారని వివరించారు. ఈ విషయాలపై సర్కార్ సరైన ప్రచారం చేస్తే, విద్యార్థుల తల్లిదం డ్రులు సర్కార్ బడుల వైపు మళ్లుతారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న మంత్రి పొన్నం.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడీలో పెట్టేం దుకు తమ ప్రభుతం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తన నియోజ కవర్గమైన హుస్నాబాద్‌లోని నవాబ్‌పేట హైస్కూల్లో 50 మంది పిల్లలకు 10 మంది టీచర్లు న్నారని గుర్తు చేశారు.

రాజకీయాలకతీతంగా ఈ అంశంపై సమగ్రంగా చర్చించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. సభాపతి స్థానంలో ఉన్న బండప్రకాష్ జోక్యం చేసుకుంటూ... ఈ అంశంపై శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బా బుతో తాను స్వయంగా చర్చించాననీ, సమయం చూసుకుని చర్చ చేపడుతామని తెలిపారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి

రాష్ట్రంలో పని చేస్తున్న దాదాపు రెండు లక్షల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని నర్సిరెడ్డి కోరారు. ప్రస్తుతం చెల్లిస్తున్న జీతాలతో వారి జీవితాలు బాగుపడేలా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీ తదితర ప్రభుత్వ విద్యా సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లిస్తున్న జీతాలకు, వారి వ్యయాలకు తేడా ఉందని చెప్పారు. దినదిన గండంగా బతుకుళ్లెల్లదీస్తున్న వారి ఉద్యోగ, ఆరోగ్య భద్రతకు సర్కార్ చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్

రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేస్తోంది. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దిష్టిబొమ్మలు దహనం చేశారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం అందజేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి కల్నల్ సంతోష్‌బాబు విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ.. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రతి ఏడాదీ విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందన్నారు. గడిచిన పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం, సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అమలు చేయడం లేదన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఉచితాలతో నిరుపయోగం

ముంబయి : ఇన్ఫోసిస్ కో ఫౌండర్ ఎన్‌ఆర్ నారాయణమూర్తి మరోసారి నోరు పారేసుకున్నారు. వారానికి 90 గంటలు పని చేయాలని ఇటీవల వ్యాఖ్యలు చేసి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని అబాసు పాలైన ఆయన.. తాజాగా ఉచితాలు నిరుపయోగమని అన్నారు. ముంబయిలో జరిగిన 'టైకాన్ ముంబయి 2025'లో నారాయణ మూర్తి మాట్లాడుతూ.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సృష్టించే ఉద్యోగాలతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. కానీ ప్రజలకు పంచే ఉచితాలతో ఉపయోగం ఉండదన్నారు. ఔత్సాహికవేత్తలు మరిన్ని వ్యాపారాల సృష్టిపై దృష్టి సారించాలన్నారు. వినూత్న కంపెనీలు ఏర్పాటు చేస్తే ఏదో ఒక రోజు పేదరికం మాయమవుతుందన్నారు. ఏ దేశమూ పేదలకు ఉచితాలు ఇవ్వడం వల్ల విజయవంతం కాలేదన్నారు. ఉద్యోగాల వల్లే పేదరిక సమస్య పరిష్కారమవుతుందన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై–600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్–2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి–400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తరువాత తేది.13-11-2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956 కింద ఓ కార్పొరేట్ బాడీగా మరియు ఓ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దాని రిజిస్టర్డ్ ఆఫీస్ :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై–600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవల్–2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి–400710, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(చెప్పబడిన రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ,దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **10.03. 2025**న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1) మల్లన్నస్వామి బ్రిక్స్, ప్రొప్రైటర్ : ఎన్ దశరథమ్, అలియాస్ నాగపురి దశరథమ్ , నివాసం:– ఇ. నెం: 1-94/1, హనుమాన్ ఆలయం, బిజినేపల్లి, బిజినేపల్లి (మం.), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్ : 509203 (రుణగ్రహీత)., **2) నాగపురి జానకమ్మ, భర్త :** నాగపురి శంకరయ్య, వయస్సు: 46 సంII, వృత్తి: గృహిణి, నివాసం:– ఇ. నెం: 1-94/1, హనుమాన్ ఆలయం, బిజినేపల్లి, బిజినేపల్లి (మం.), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్ : 509203(సహ-రుణగ్రహీత/హామీదారు నెం.1)., **3) ఎన్ లక్ష్మి అలియాస్ నాగపురి లక్ష్మి, భర్త :** ఎన్ దశరథమ్ అలియాస్ నాగపురి దశరథమ్, వయస్సు: 26 సంII, వృత్తి: గృహిణి, నివాసం:– ఇ. నెం: 1-94/1, హనుమాన్ ఆలయం, బిజినేపల్లి, బిజినేపల్లి (మం.), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్ : 509203 (సహ-రుణగ్రహీత/హామీదారు నెం.2)., **4) ఎన్ దశరథమ్, అలియాస్ నాగపురి దశరథమ్ ,** తండ్రి :నాగపురి శంకరయ్య, వయస్సు: 40 సంII, వృత్తి: నివాసం:– ఇ. నెం: 1-94/1, హనుమాన్ ఆలయం, బిజినేపల్లి, బిజినేపల్లి (మం.), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్ : 509203(సహ-రుణగ్రహీత/హామీదారు నెం.3)., **3) ఇ. కొండయ్య అలియాస్ ఎమ్మురాజుల మారు కొండయ్య,** తండ్రి : ఎమ్మురాజుల మారు నర్సింహ, వయస్సు : 41 సంII, నివాసం: ఇ.నెం. 7-52, వడ్డెమాను (గ్రా.),బిజినేపల్లి (మం.), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్ : 509203 (సహ-రుణగ్రహీత/హామీదారు నెం.4)., **(మరణించారు) చిరునామా నెం.5 గల ఎమ్మురాజుల మారు కొండయ్య వీలునామా రాయకుండా మరణించినట్టు తెలిసింది, జీవించి ఉన్న ఆయన చట్టబద్ధ వారసులు., అనగా..భార్య చిరునామా నెం.6., 6) ఎమ్మురాజుల ప్రభావతి,** భర్త : ఎమ్మురాజుల కొండయ్య, వయస్సు: 46 సంII, వృత్తి: గృహిణి, నివాసం:– ఇ. నెం: 1-94/1, హనుమాన్ ఆలయం, బిజినేపల్లి, బిజినేపల్లి (మం.), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్ : 509203(హామీదారు నెం.5 యొక్క చట్టబద్ధ వారసులు) .... రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీత / హామీదారులు/ చట్టబద్ధ వారసులు	**రూ. 35,45,236/-** (ముప్పై ఐదు లక్షల, నలభై ఐదు వేల, రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ:– MHBNRTF2111130011- షెడ్యూల్-1 :– ఆస్తి నాగపురి దశరథమ్ పేరిట ఉన్నది, పార్ట్ 1 జానకమ్మ) సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.714/2004, తేది : 27.01.2006)., ఓపెన్ హౌస్ ప్లాట్ నెం. 126, మొత్తం విస్తీర్ణం: 150 చ.గజాలు, సర్వే నెం. 427 మరియు 429 లో, బిజినేపల్లి గ్రామం మరియు మండలం లిమిట్స్ వద్ద ఉన్నది, నాగర్‌కర్నూల్ జిల్లా ., **సరిహద్దులు :– తూర్పు:** ప్లాట్ నెం.125, **పడమర :** 20 అడుగుల రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.125, **దక్షిణం:** ప్లాట్ నెం.127.,

షెడ్యూల్-2 :– ఆస్తి నాగపురి దశరథమ్ పేరిట ఉన్నది, పార్ట్–2 (ఎన్ దశరథథమ్) (సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.109/2018, తేది : 14.01.2018), ఓపెన్ హౌస్ ప్లాట్ , మొత్తం విస్తీర్ణం: 332.77 చ.గజాలు, సర్వే నెం. 400/ఏ2, బిజినేపల్లి గ్రామం మరియు మండలం లిమిట్స్ వద్ద ఉన్నది, నాగర్‌కర్నూల్ జిల్లా ., **సరిహద్దులు :– తూర్పు:** సుగురు కాశన్న యొక్క బహిరంగ స్థలం, **పడమర :** 30 అడుగుల రోడ్డు, **ఉత్తరం :** నాగపురి శంకరయ్య యొక్క బహిరంగ స్థలం, **దక్షిణం:** నాగపురి బాలస్వామి యొక్క భూమి.

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు కూడా ఈ నోటీసులో హెచ్చరించడమేమనగా, **ఎస్ఎఫ్ఎల్** యొక్క అధీకృత అధికారి తనకు సంక్రమించిన చట్టబద్ధమైన అధికారాలతో పైన వివరించిన స్థిరాస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీస్ అందిన తర్వాత **ఎస్ఎఫ్ఎల్** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా లావాదేవీలగానీ/మార్చడం ద్వారాగానీ, బదిలీ చేయలేరు.

తేది: 10.03.2025
ప్రదేశం: బిజినేపల్లి
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

JM FINANCIAL

జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ గుర్తింపు నెంబర్: **U67190MH2007PLC74287**
రిజిస్టర్డ్ ఆఫీసు: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెచ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయి–400025,
సంప్రదించాల్సిన వ్యక్తి: 1) దుర్గా విజయ ప్రసాద్ వనచర్ల–9493330003, 2) రోహన్ సావంత్–9833143013 3) సింధుజా పిళ్లై–022–62241676. వెబ్‌సైట్: www.jmfinancialarc.com

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో ("SARFAESI యాక్ట్")లోని సెక్షన్ 5 (1)(బి) ప్రకారం పిరామల్ క్యాపిటల్ అండ్‌హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రుణం యొక్క పూలింగ్‌ను కేటాయిస్తూ దీనితో పాటుగా (దిగువ పేర్కొన్న రుణాలతో కలిపి) సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించి అన్నిరకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా కలుపుకొని JMFARC(JM) వారిపేరున 29, మార్చి, 2023 తేదీన ('దిఅసైన్‌మెంట్ అగ్రిమెంట్")ఒప్పందం కుదుర్చుకున్నారు (ఇకమీదట వీరిని అసైనీగా పేర్కొనాలి) JMFARC–అరణ్య–ట్రస్ట్ వారు ట్రస్టీ సామర్థ్యంలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పిసిహెచ్‌ఎఫ్ఎల్ వారు అధీకృత సర్వీస్ ప్రొవైడర్/ కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అసైన్‌మెంట్/ సర్వీస్ అగ్రిమెంట్ రూపంలో సదుపాయాలను కల్పిస్తూ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

దిగువ పేర్కొన్న విధంగా సెక్యూర్డ్ ఆస్తిని అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న తర్వాత ఇందుమూలంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం, 2002 ప్రకారం రుణగ్రహీత(లు) నుంచి బకాయి ఉన్నమొత్తాన్ని తిరిగిరాబట్టేందుకు వీలుగా దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా సిరాస్తి కొనుగోలుకు సంబంధించి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, దిగువ పేర్కొన్న విధంగా, స్వాధీనం చేసుకున్న సదరు ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో అలాగే"& 'ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన విక్రయించనున్నారు.

లోన్ కోడ్/బ్రాంచ్/ రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	ఆస్తి చిరునామా– ఫైనల్	రిజర్వ్ ధర	ధరావత్తు (ఇఎండి) (రిజర్వ్ ధరలో 10%)	బకాయి ఉన్న మొత్తం (11-03-2025)
లోన్ కోడ్ నెం: 11500002154, సంగారెడ్డి (బ్రాంచ్), రాజ్యాలక్ష్మి దండు (రుణగ్రహీత) పాండు దండు (సహ-రుణగ్రహీత 1)	తేదీ: 29-05-2021 రూ.8,44,131/-, (రూ. ఎనిమిది లక్షల నలభైనాలుగు లక్షల ఒకవంద ముప్పైఒకటి మాత్రమే)	ఆస్తి విస్తీర్ణం కలిగియున్న మొత్తం భాగం: పోలేపల్లి గ్రామం, పోలేపల్లి గ్రామపంచాయతీ, జడ్చర్ల మండలం,మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.లు 418, 418/ఏ/1, 418/ఆర్‌యు, 419, 419/ఏ, 419/యు, 419/యుయు, 419/ఇఇ, 419/యు/1 లోని ప్లాట్ నెం.లు 58/బి మరియు 59/ఏ లోని 277.77 చ.గ.ల విస్తీర్ణపు స్థలం కలిగియ్ను మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: 30–0 వెడల్పు రోడ్డు, దక్షిణం: 50–0 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.58/ఏ & 59/బి, పడమర: 40–0 వెడల్పు రోడ్డు. సరిహద్దులుగా: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం:50' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.58/ఏ & 59/బి, పడమర: 40' వెడల్పు రోడ్డు.	రూ. 11,00,000/– (రూ. పదకొండు లక్షలు మాత్రమే)	రూ. 1,10,000/– (రూ. ఒకలక్షా పది వేలు మాత్రమే)	రూ. 15,18,784/– (రూపాయలు పదిహేనులక్షల పద్దెనిమిది వేల ఏడువందల ఎనభై నాలుగు మాత్రమే)

ఇ-వేలం తేదీ: 31-03-2025, ఉ.11-00గం.ల నుంచి మ.1-00గం.ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో), బిడ్ సమర్పణకు చివరి తేదీ: 29-03-2025, సా.4-00గం.లలోపు

అమ్మకానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి https://www.jmfinancialarc.com/Home/Assets for sale లో లేదా https://www.bankauctions.in లో కల్పించిన లింక్‌ను రిఫర్ చేయండి

రుణగ్రహీత/ హామీదారుడు/ తాకట్టుదారులకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన

పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుడికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన సెక్షన్ 13(2)ప్రకారం బకాయి గాన్నమొత్తాన్ని వడ్డీతో పాటుగా వేలం తేదీ కంటే ముందుగా తిరిగిచెల్లించాలి, విఫలం చెందినట్లయితే ఆస్తి మొత్తం వేలం నిర్వహించబడును/విక్రయించబడును మరియు మిగతాబకాయి ఏదేనీనున్నచో రుణగ్రహీత/హామీదారుడి నుంచి బకాయిఉన్నమొత్తాన్ని వడ్డీ మరియు ఖర్చులతో పాటుగా రాబట్టబడును.

తేది: 14 మార్చ్, 2025
ప్రదేశం: ఆం.ప్ర
సం/- (అధీకృత అధికారి) (అరణ్య- ట్రస్ట్)

బహిరంగ ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు–560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసు పంపడం జరిగింది. ఏదేమైనప్పటికీ, ఇది వారికి చేరకపోయిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	మెసర్స్ ఎండి సాబెర్ అలీ ట్రేడర్స్, ఎండి సాబెర్ అలీ& షబానా బేగం/ రిప్రెజెంట్ చేస్తున్న యజమాని ఎండి సాబెర్ అలీ, నెం.1–3/175, ఖాన్ స్ట్రీట్, జహీరాబాద్, జహీరాబాద్– 502220/ 083605014482	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1–3–175, విస్తీర్ణం తూర్పు నుంచి పడమర 31.00 మరియు ఉత్తరం నుంచి దక్షిణం 45 అడుగులు లేదా 1395.00 లేదా 155.00చ.గ. లేదా 129.60చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 755.50చ.అ. టిన్ షెడ్ యొక్క విస్తీర్ణం 480.00చ.అ. షాబాద్ పైకప్పు, మొత్తం నిర్మిత విస్తీర్ణం 1235.50చ.అ. ఖాన్ వీధి, జహీరాబాద్ పట్టణం& మండలం, సంగారెడ్డి జిల్లా (విస్తీర్ణం 155.00చ.గ. లేదా 129.60చ.మీ.) హద్దులు: ఉత్తరం: 40 వెడల్పు రోడ్డు, దక్షిణం: మహబూబ్ అలీ ఖాన్ యొక్క నివాసం, తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 18 అడుగుల వెడల్పు రోడ్డు.	జనవరి, 13,2025 Rs. 29,10,903.44/-	17/11/ 2024
2.	నిహారికా అసోసియేట్స్& వికాస్ కుమార్ మిషాల్/ యజమాని అయినటువంటి వికాస్ కుమార్ మిశ్రా ద్వారా రిప్రెజెంట్ చేయబడుతున్నారు, సర్వే నెం.13, శ్రీ కృష్ణ నగర్, శివాలయం పల్లె, రాజేంద్రనగర్, హైదరాబాద్– 500077/ 131605001630	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.9 మరియు 10, రెండింటి యొక్క సర్వే నెం.14/ఇ/ఎఎ, మొత్తం విస్తీర్ణం 306 చ.గ. లేదా 255.81చ.మీ. కాటేదాన్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఏపి మరియు హద్దులు:(ఏరియా 306చ.గ.) హద్దులు: ఉత్తరం: 22' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం.6–2–133/2 మరియు నెం.6–2–133/2/బి, తూర్పు: విక్రేత నెం.2కు చెందిన ఖాళీ స్థలం, పడమర: విక్రేత నెం.2కు చెందిన ప్లాట్ నెం.8	జూన్, 11,2024 Rs. 30,27,279.00/-	16/04/ 2024
3.	సర్వాన్ ట్రేడర్స్, మదిపంచ సాదిఖ్& అమిన్ మదిపంచ/ దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: మదిపంచ సాదిఖ్ 11–4/11, అదోని, కర్నూల్– 518301/ 131605500593	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి కర్నూల్ జిల్లా, అదోని సబ్ డివిజన్, అదోని గ్రామం, మందగిరి గ్రామ పంచాయతీకి అటాచ్ చేయబడింది, సర్వే నెం.166/బి పార్ట్ 166/డి& మందగిరి సర్వే నెం.568 పార్ట్, ఎ.10.28 స్థలం యొక్క ఎల్‌పి నెం.56/91పై ఏర్పాటు చేయబడింది మరియు ప్లాట్ నెం.77, ప్లాట్ నెం.77లో నిర్మితమైన నివాసం, మందగిరి గ్రామ పంచాయతీ, ఇంటి నెం.2/915ఎ, 2/915బి కొత్త ఇంటి నెం.11–4/10 (విస్తీర్ణం 266.66చ.గ. నిర్మిత విస్తీర్ణం 344.25చ.గ. ప్లాట్ల మధ్య నుంచి రోడ్డు తూర్పు& పడమర: 60 అడుగులు లేదా 18.29మీటర్లు, ఉత్తరం& దక్షిణం: 40 అడుగులు లేదా 12.19మీ. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.76, దక్షిణం: ప్లాట్ నెం.78, తూర్పు: 38 అడుగుల కాలనీ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.84.	మే, 15,2024 Rs. 1,13,98,166.00/-	26/02/ 2024
4.	పైజిగా ఫిన్‌టెక్ ప్రయివేట్ లిమిటెడ్, పిండా రవికాంత్ & పిండా కామేశ్వర్ రావు, డైరెక్టర్ పిండ రవికాంత్ & పిండ కామేశ్వర రావు ద్వారా రిప్రెజెంట్ చేయబడుతున్నారు, నెం.2–1–464/463, ఫ్లాట్ నెం.401, రాయల్ విల్లా, నల్లకుంట, నల్లకుంట, హైదరాబాద్– 500044/ 037005007675	(రుణపత్రంలో వివరించిన విధంగా/ఆస్తి పత్రంలో కవరైనది :– పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం సబ్–రిజిస్ట్రీ, చిన అమీరం గ్రామపంచాయతీ ఏరియా, చినఅమీరం గ్రామం తాలూకా, జెడ్–మెరుక, ఆర్.ఎస్.నెం. 110/10, భూమి కలిగియున్నది ఎక.1.25 సెంట్లు, దానియొక్క దక్షిణంవైపు భూమి కలిగియున్నది ఎక.0.08 సెంట్లు = 387.20 చ.గజాలు, ఆర్‌సిసి భవనంతోపాటు, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగియున్నది, డోర్ నెం.6–156, 6–157., క్రింది సరిహద్దులతో మరియు పై సరిహద్దుల సైట్ లోపల కలిగియున్నది 387.20 చ.గజాలు = 323.76 చ.మీటర్లు, భవనంతోపాటు తలుపులు, డోర్‌వేస్, కిటికీలు, కప్ బోర్డులు, ఎలెక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్, హెచ్‌పి మోటార్, మున్సిపల్ వాటర్ ట్యాప్, వగైరా., మరియు అన్ని సాధారణ మరియు గృహ హక్కులు (ఏరియా విస్తీర్ణం:387.20 చ.గజాలు = 323.76 చ.మీటర్లు., సరిహద్దులు:– ఉత్తరం : కొచ్చెర్ల రామారావుకు చెందిన సైట్ 133.0 అడుగులు, దక్షిణం: వెజ్జు సత్యనారాయణరాజుకు చెందిన సైట్ 133.0 అడుగులు, తూర్పు: సాగి అచ్యుతరామరాజుకు చెందిన సైట్ 60.0 అడుగులు, పడమర: రోడ్ 60.0 అడుగులు.	జనవరి, 14,2025 Rs. 24,96,298.02/-	21/08/ 2024
5.	మెసర్స్ శ్రీ లక్ష్మి గణపతి ట్రేడర్స్, శ్రీ బాషెట్టి నగేస్, తండ్రి: రామచంద్రయ్య& శ్రీమతి బాషెట్టి శశికళ / డోర్ నెం.42–269/1, బ్లాక్ నెం.42, వనపర్తి, వనపర్తి పట్టణం మరియు మండలం, మహబూబ్‌నగర్, తెలంగాణ, వనపర్తి–509103/ 131105015334 & 131155000001	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క మున్సిసల్ నెం.42–269/1 ఆర్‌సీసీ నిర్మాణం, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణం, నిర్మిత విస్తీర్ణం ఫ్లాట్ నెం.29పై ఉన్నది, దీని యొక్క విస్తీర్ణం 111.11చ.గ. బ్లాక్ నెం.42, (విస్తీర్ణం 111.11 చ.గ.) ఉత్తరం: మార్కెట్‌గంజ్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.29/1, తూర్పు: ప్లాట్ నెం.28, పడమర: ప్లాట్ నెం.30పై నిర్మితమైన నివాసం నెం.42–269/1.	జనవరి, 10,2025 Rs. 76,45,241.54/-	29/11/ 2021
6.	ఎస్‌వివిఎస్ ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్, గోదాల రమ్యా రెడ్డి & గోదాల అభిలాష్ రెడ్డి/ ఫ్లాట్ నెం.106, నారపల్లి, మొదటి అంతస్తు, శ్రీ ప్యాలెస్, హైదరాబాద్– 501301/ 132005001964	ఆస్తి నెం.1: ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్, సర్వే నెం.25/ఎ, విస్తీర్ణం 755.55చ.గ మరియు ఓపెన్ ప్లాట్, సర్వే నెం.52/ఎ, విస్తీర్ణం 1237చ.గ. మొత్తం విస్తీర్ణం 1992 చగ. లేదా 1665.5చ.మీ. నారపల్లి గ్రామం, పోచారం మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ఎం.నర్సింహా రెడ్డికి చెందిన స్థలాలు, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ఎం.బల్వంత్ రెడ్డి యొక్క స్థలాలు. ఆస్తి నెం.2: ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.106, మొదటి అంతస్తు, "ఎంఆర్ ప్యాలెస్" దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1100చ.అ. (కమాన్ ఏరియా కలుపుకొని) కారు పార్కింగ్ యొక్క విస్తీర్ణం 80 చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 33.24చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 1992చ.గ. సర్వే నెం.52/ఎ& 52/ఎ, నారపల్లి గ్రామం, పోచారం మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	జూలై, 06,2024 Rs. 40,25,259.00/-	20/05/ 2024

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు)/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది: 14 మార్చి, 2025, ప్రదేశం: జహీరాబాద్, హైదరాబాద్ & కాటేదాన్ & వనపర్తి & మల్కాజ్‌గిరి & సికింద్రాబాద్
అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

తెలంగాణ ప్రభుత్వం
GHMC
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్–22, శేరిలింగంపల్లి జోన్

టెండర్ నోటీసు నెం. ఇంజినీరింగ్–16/జిహెచ్‌ఎంసి/పిటిసి-సి–22/2024-25, తేది:13-03-2025

దిగువ పేర్కొన్న ఎన్ఐటి నెం.ఇంజినీరింగ్–16/జిహెచ్‌ఎంసి/పిటిసి-సి–22/2024–25, తేది:13–03–2025 ప్రకారం 2 పనుల నిర్వహణ నిమిత్తం అనగా ఎస్ఆర్‌పిఎస్ పనుల ఇంజినీరింగ్ మరియు ఎస్ఎఫ్ఎస్ యొక్క ఏర్పాటు కోసం వీలుగా రూ.30.20 లక్షల అంచనా వ్యయంతో (ఇసివి) పనులను చేపట్టాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి డౌన్‌లోడ్ ప్రక్రియ తేది:15–03–2025, ఉ.గం.10–30కు ప్రారంభమవుతుంది మరియు బిడ్ల యొక్క స్వీకరణ కోసం చివరి తేదీ మరియు సమయం:21–03–2025, మ.గం.3–00. సంబంధిత ఇ.ఇ. యొక్క పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పటాన్‌చెరు సర్కిల్–22, ఫోన్ నెంబర్:9154167952. పూర్తి వివరాల కోసం eprocurement@https://www.tender.telangana.gov.in, Patancheru Circle/-22 వద్ద సంప్రదించగలరు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పటాన్‌చెరు సర్కిల్–22, ఎస్ఎల్‌పి జోన్, జిహెచ్‌ఎంసి
DIPR R.O.No.11465-PP/CL/ADVT/1/2024-25, Dt:13.03.2025

తెలంగాణ ప్రభుత్వం
తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం, మెదక్ జిల్లా

Lr.No.E1/69/2025 తేది : 11.03.2025
ఇమెయిల్:municipalitytoopran@gmail.com, సంప్రదించాల్సిన నెం.9849069769/9032806328

కొటేషన్ టెండర్ ప్రకటన

రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ & ఏజెన్సీల నుండి కొటేషన్‌ను ఆహ్వానిస్తున్నాం, పని కొరకు.. డ్రిల్లింగ్ & ఫ్లషింగ్ బోర్ వెల్స్, డెస్క్ టాప్ కంప్యూటర్స్ విత్ ఆల్ యాక్సెసరీస్, హెచ్‌పి లేజర్‌జెట్ ప్రింటర్స్, లిఫ్టింగ్ & ఫిట్టింగ్ త్రీ & సింగిల్ ఫేజ్ సబ్‌మెర్సిబుల్ పంప్‌సెట్, వాటర్ ట్యాంకర్ సామర్థ్యం 5000 లీటర్లు నెలకు ఎంగేజ్ చేయడం, హైరింగ్ అగ్రికల్చర్ బోర్ వెల్స్., మున్సిపల్ జనరల్ ఫండ్/ 15వ ఎఫ్‌సి ఫండ్ క్రింద, తూప్రాన్ మున్సిపాలిటీలో, వ్యాలిడ్ జిఎస్‌టి నెం.తో కొటేషన్ ద్వారా.

1 కొటేషన్ బిడ్ డాక్యుమెంట్ సమర్పించుటకు ప్రారంభ తేది: 14/03/2025 ఉ.11.25 గం, 2. కొటేషన్ బిడ్ డాక్యుమెంట్ ముగింపు తేది : 19/03/2025 సా.3.10 గం, 3. బిడ్ల స్వీకరణ కొరకు చివరి తేది & సమయం 19/03/2025 సా.3.25 గం. 4. కొటేషన్ బిడ్ తెరిచే తేది : (ఫైనాన్షియల్ బిడ్ స్టేజ్) 19/03/2025 సా.3.40 గం.

తదుపరి వివరాలు మరియు స్పష్టతలను కమిషనర్ లేదా మున్సిపల్ ఇంజినీర్, తూప్రాన్ మున్సిపాలిటీ వారి నుంచి అన్ని పని రోజులలో ఆఫీసు పని వేళల్లో పొందవచ్చును.

సం/- మున్సిపల్ కమిషనర్, తూప్రాన్ మున్సిపాలిటీ.
DIPR R.O.No.11418-PP/CL/ADVT/1/2024-25, Dt:13.03.2025